క్లుప్తంగా

అదనపు కలెక్టర్‌ను కలిసిన జెడ్పీటీసీ



మొక్క అందిస్తున్న జెడ్పీటీసీ ప్రియాంక

రఘునాథపాలెం: జిల్లా అదనపు కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన మధుసూదన్‌నాయక్‌ను శుక్రవారం రఘునాథపాలెం జెడ్పీటీసీ మాలోత్ ప్రియాంక మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె వెంట హర్యాతండా ఉప సర్పంచ్ దేశ్యా, ఉపాధ్యాయుడు రాజా తదితరులు ఉన్నారు.

పంచాయతీ అభివృద్ధిలో భాగస్వాములు కండి

రఘునాథపాలెం: గ్రామ పంచాయతీ అభివృద్ధిలో పార్టీలకతీతంగా భాగస్వాములు కావాలని సర్పంచ్ బండి వెంకన్న పేర్కొన్నారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. కాగా, పంచాయతీలో చేపట్టాల్సిన వివిధ పనులపై సమీక్షించి తీర్మాణం చేసినట్లు కార్యదర్శి తెలిపారు. ఈ సభలో వార్డు సభ్యులు నంద్రు గోపయ్య, అర్వపల్లి రేణుక, భూక్యా బోడి, తేజావత్ వీరన్న, ఆశా కార్యకర్త విజయకుమారి, జానకి కార్యదర్శి విద్యాసాగర్ పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఖమ్మం సహకారనగర్: టైనిటాట్స్ హైస్కూల్ ఆధ్వర్యాన నడుస్తున్న ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్‌లో 2023–24వ విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు పొందవచ్చని ఓపెన్ స్కూల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కో ఆర్డినేటర్ మద్దినేని పాపారావు, ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణిలు అన్నారు. శుక్రవారం ఈమేరకు అడ్మిషన్లకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శెట్టి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి నిత్యావసరాలు

ఖమ్మంఅర్బన్: బోన్ కేన్సర్‌తో బాధపడుతున్న జిల్లాకు చెందిన నిరుపేద దళిత కుటుంబానికి చెందిన బట్ట పోతుల శ్రీకాంత్‌కు సమాజ సేవకుడు పల్లా కిరణ్‌కుమార్ మందుల నిమిత్తం ఆర్థిక సాయంతో పాటు బియ్యం, నూనె, పప్పులు, ఇతర నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిలకబత్తిని కనకయ్య, గుమ్మడి కనకరాజు, జంగం లక్ష్మీనారాయణ, అవుట మధు, గౌటెల దాస్, వెంకటేశ్వర్లు, వెంకటేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నేలకొండపల్లి: మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ వజ్జా రమ్య అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కె.జమలారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే సమావేశానికి వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని కోరారు.

నగరంలో సినిమాలు

తిరుమల	గాండీవ అర్జున
వినోద	జైలర్
సాయిరాం	బెదురులంక 2012, జైలర్
ఆదిత్య	కింగ్ ఆఫ్ కొత్త
శ్రీనివాస	భోళా శంకర్
సుందర్	దక్ష, రెంట్(నాట్ ఫర్ సేల్)

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	34	బచ్చలికూర	5
వంకాయ	46		20
బెండకాయ	30	పాలకూర	4
పచ్చిమిర్చి	40		20
కాకర	36	చుక్కకూర	4
బోడ కాకర	200		20
బీర	38	తోటకూర	5
దొండ	40		20
పొట్లకాయ	30	గోంగూర	4
చిక్కుడు	50		20
గోరుచిక్కుడు	36	మెంతికూర	4
క్యాబేజీ	26		20
క్యాలీఫ్లవర్	40	కొత్తిమీర	1
ఆలుగడ్డ	24		30
చామగడ్డ	40	పుదీన	1
క్యారెట్	46		20
క్యాప్సికం	40	-ఖమ్మం వ్యవసాయం	



అమ్మవారికి పూజలు చేస్తున్న అర్చకుడు

శ్రావణ మాస రెండో శుక్రవారాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మహిళలు తెల్లవారుజామునే తలంటు స్నానం చేసి, నూతన వస్త్రాలు ధరించి పరిసర ప్రాంతాల్లోని ఆలయాలకు క్యూ కట్టారు. అమ్మవారి దర్శనానికి పెద్ద సంఖ్యలో బారులుదీరి విశేష అభిషేకాలు, సామూహిక వ్రతాలు, పూజలు నిర్వహించారు. కొందరు ఇంట్లో, విద్యాలయాల్లో వివిధ రకాల పూలు, వస్త్రాలతో అమ్మవారిని అలంకరించి నైవేద్యంగా రకరకాల పిండి వంటలు, పండ్లను సమర్పించి కుటుంబసమేతంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు కలగాలని, సౌభాగ్యం, ఐశ్వర్యాలను కల్పించాలని వేడుకున్నారు. అనంతరం మహిళలు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. దీంతో ప్రతి ఇంటా వరలక్ష్మీ వ్రతాల సందడి నెలకొంది. – సాక్షి నెట్‌వర్క్

శ్రావణలక్ష్మీ.. శిరసా నమామి!



పూజలు చేస్తున్న మేయర్ పునుకొల్లు నీరజ తదితరులు



వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలు





నేలకొండపల్లి: నాచేపల్లిలో భక్తుల పూజలు



కూసుమంచి: వరలక్ష్మీ పూజలో పాల్గొన్న మహిళలు



ఖమ్మంగాంధీచౌక్: పంపింగ్‌వెల్ రోడ్ పెద్దమ్మ తల్లి ఆలయంలో సామూహిక వ్రతాలు



ఖమ్మంగాంధీచౌక్: ఖానాపురం, ప్రశాంతి నగర్‌లో అమ్మవారికి హారతి పడుతున్న మహిళలు



ఇంట్లో పూజలు చేస్తున్న భక్తురాలు



ఖమ్మం సహకారనగర్: త్రివేణి పాఠశాలలో వరలక్ష్మీ వ్రతాలు



ఖమ్మం సహకారనగర్: సర్వజ్ఞ పాఠశాలలో.. పూజలు చేస్తున్న డైరెక్టర్ నీలిమ తదితరులు



ఖమ్మం సహకారనగర్: రెజొనెన్స్ శ్రీనగర్‌లో పూజలో పాల్గొన్న డైరెక్టర్లు శ్రీధర్‌రావు, కృష్ణవేణి

‘గృహలక్ష్మి’లో రాజకీయ జోక్యం ఉండొద్దు

నేలకొండపల్లి: గృహలక్ష్మి పథకంలో రాజకీయ జోక్యం లేకుండా, నిష్పక్షపాతంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని సీపీఎం పాలేరు డివిజన్ నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని కోరట్లగూడెంలో నిర్వహించిన గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. రేషన్ కార్డులు లేకపోవటంతో చాలా మంది గృహలక్ష్మికి దరఖాస్తు చేసుకోలేదని, వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలని, ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. పాలేరు పాత కాల్వ ఆయకట్టు పరిధిలో సాగుకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం శాఖ కార్యదర్శిగా గురజాల వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నాయకులు డేగల వెంకటేశ్వర్లు, గాదె వెంకటేశ్వర్లు, గురజాల ఉపేందర్, మంకెపల్లి క్రాంతికిరణ్, డేగల హరిప్రసాద్, సిరికొండ వెంకట్రావమ్మ, చల్లగుండ్ల రమేష్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తులను పరిశీలించిన తహసీల్దార్..



దరఖాస్తులను పరిశీలిస్తున్న తహసీల్దార్ విల్సన్

రఘునాథపాలెం: మండలంలోని బూడిదంపాడులో గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన తీరును తహసీల్దార్ విల్సన్ బెన్నీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. లబ్ధిదారుల దరఖాస్తులపై గ్రామ కార్యదర్శి పరిశీలించిన నివేదికపై తహసీల్దార్ రీవెరిఫికేషన్ చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దు



పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ జమలారెడ్డి

నేలకొండపల్లి/తిరుమలాయపాలెం: సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామంలోని ప్రతీ వీధిలోనూ పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, పనుల్లో నిర్లక్ష్యం చేయొద్దని నేలకొండపల్లి ఎంపీడీఓ కె.జమలారెడ్డి, తిరుమలాయపాలెం మండల ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయాధికారి బి. సరిత సూచించారు. నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురంలో ఎంపీడీఓ, తిరుమలాయపాలెం మండలం ఎదుళ్లచెరువులో వ్యవసాయాధికారి శుక్రవారం పారిశుద్ధ్య పనులను పరిశీలించిన సందర్భంగా వారు మాట్లాడారు. క్రమం తప్పకుండా డ్రైడే–ఫ్రైడే కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా పంచాయతీ అనుమతులు లేకుండా నూతనంగా ఇంటి నిర్మాణాలు చేపడితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీఓ రాజేశ్వరి, మండల వ్యవసాయాధికారి సీతారాంరెడ్డి, సర్పంచ్ దండా పుల్లయ్య, పంచాయతీ కార్యదర్శులు మాధవి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

బీసీల ఆశాజ్యోతి బీపీ మండల్

ఖమ్మంఅర్బన్: బీసీల ఆశాజ్యోతి బిందేశ్వరి ప్రసాద్ మండల్ అని, బీసీల అభివృద్ధికి ఆయన ఎన్నో సిఫార్సులు చేసి, చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అఖిల భారత యువ యాదవ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు చిత్తారు సింహాద్రియాదవ్ అన్నారు. బీపీ మండల్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఖమ్మంలోని సంఘ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.బీసీల రాజ్యాధికారం సాధన కోసం మండల్ స్ఫూర్తితో పోరాడాలన్నారు. ఈ సందర్భంగా బీపీ మండల్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బండారు ప్రభాకర్, రాజమండ్రి వంశీ, పసలపూడి రమేష్, గాంధీ, సిలివేరు, బంగారి నరసింహారావు, కాంతారావు, నాగరాజు, కృష్ణ, దొనకొండ సురేష్, సుధాకర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



బీపీమండల్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

కరూర్ వైశ్యా బ్యాంక్ నూతన బ్రాంచ్ ప్రారంభం



బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న ఏసీపీ గణేష్

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని కవిరాజ్ నగర్‌లో కరూర్ వైశ్యా బ్యాంక్ బ్రాంచ్‌ను శుక్రవారం నగర ఏసీపీ పీవీ గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంకు ఆపరేషనల్ అధికారి ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. అధునాతన సాంకేతికతతో డిజిటల్ విధానంలో బ్యాంకు నిర్వహణను సాగిస్తున్నామని, త్రీటౌన్‌లో ఆదరించిన విధంగా కవిరాజ్‌నగర్‌లో ప్రారంభించిన బ్రాంచ్‌ను కూడా ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సత్యదిలీప్‌రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ సురేందర్‌రెడ్డి, స్థానికులు బిక్కసాని దామోదర్‌రావు, సతీష్, ప్రశాంతి, డాక్టర్ స్వాతి జంగాల, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

ఖమ్మం మామిళ్లగూడెం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రజాసంక్షేమ సంఘం 25ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం ఉదయం 10 గంటలకు జెడ్పీమీటింగ్ హాల్‌లో నిర్వహించే అంబేడ్కర్ వాదుల సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని బీఆర్ అంబేడ్కర్ ప్రజాసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు లింగాల రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో పాటు ఎంపీలు నామా నాగేశ్వరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్‌లు పాల్గొంటారని తెలిపారు.

సీపీఏ సభను..

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో సీపీఏ ఆధ్వర్యాన శనివారం సాయంత్రం మణిపూర్ మారణకాండ, ఉమ్మడి పౌరస్మృతి అనే అంశంపై జరిగే సభను జయప్రదం చేయాలని 43వ డివిజన్ కార్పొరేటర్ బీజీ క్లెమైంట్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జాతీయ మహిళా సమైఖ్య ప్రధాన కార్యదర్శి అనీరాజాతో పలువురు హాజరవుతున్నట్లు చెప్పారు.

వెల్లువెత్తిన దరఖాస్తులు..



దరఖాస్తు చేస్తున్న మహ్మద్ జావీద్



దరఖాస్తు చేస్తున్న లోకేష్ యాదవ్

ఖమ్మం నియోజకవర్గానికి జావీద్, లోకేష్‌యాదవ్, రాధాకిషోర్..

ఖమ్మం సహకారనగర్: కాంగ్రెస్ పార్టీ తరపున ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం తనకు టిక్కెట్ కేటాయించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు మహ్మద్ జావీద్, కాంగ్రెస్ ఓయూ విద్యార్థి నేత లోకేష్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్‌లు దరఖాస్తు చేసుకున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో దరఖాస్తును అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జావీద్ మాట్లాడుతూ.. తాను పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పని చేస్తున్నానని, తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించి టిక్కెట్ ఇవ్వాలని కోరారు. అలాగే లోకేష్ యాదవ్ మాట్లాడుతూ.. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ యువతకు అవకాశం కల్పించాలని కోరారు. రాధాకిషోర్ మాట్లాడుతూ.. పార్టీలో సీనియర్ నాయకుడిగా ఉన్న తనకు టిక్కెట్ ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు.



ఖమ్మం అర్బన్: దరఖాస్తు చేస్తున్న రాధాకిషోర్

పాలేరు నియోజకవర్గానికి బేబీ స్వర్ణకుమారి, ఎం.నిరంజన్‌రెడ్డి, సత్యనారాయణ

ఖమ్మంరూరల్/ఖమ్మంసహకారనగర్: పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం శుక్రవారం ముగ్గురు టీపీసీసీకి దరఖాస్తులు చేసుకున్నారు. వీరిలో మద్దినేని బేబీస్వర్ణకుమారి, ఎం.నిరంజన్‌రెడ్డి, వైరాకు చెందిన నాయుడు సత్యనారాయణ కాగా తమకున్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సీట్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.



ఖమ్మంరూరల్: దరఖాస్తు చేస్తున్న బేబీస్వర్ణకుమారి



దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన సత్యనారాయణ

ఉమ్మడి జిల్లాలో ఆమ్ ఆద్మీ పోటీ..

ఖమ్మం మామిళ్లగూడెం: ఉమ్మడి జిల్లాలో ఆమ్ ఆద్మీ పార్టీ 10 స్థానాల్లో పోటీచేస్తుందని తెలంగాణ కోర్ కమిటీ సభ్యుడు, ఖమ్మం పార్లమెంట్ ఇన్‌చార్జ్ నల్లమోతు తిరుమలరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే 10 నియోజకవర్గాల్లో ఇన్‌చార్జ్‌లను నియమించినట్లు తెలిపారు.

వరలక్ష్మీ పూజలతో వినూత్న నిరసన..

ఖమ్మంమయూరిసెంటర్: తమను రెగ్యులర్ చేయాలని సమ్మె చేస్తున్న రెండో ఏఎన్‌ఎంలు శుక్రవారం ఐడీఓసీ కార్యాలయం ఎదుట ధర్నాచౌక్‌లో వరలక్ష్మీ వ్రత పూజలు నిర్వహించారు. గత 16 ఏళ్లుగా ప్రభుత్వంలో ఉండి సేవలందిస్తున్నామని, నోటిఫికేషన్ ఇవ్వకుండా తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కరోనా కాలంలో ప్రాణాలకు తెగించి సేవలందించిన తమను నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం వచ్చిన బీజేపీ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్‌కు రెండో ఏఎన్‌ఎంలు వినతిపత్రం అందజేశారు.



వరలక్ష్మీవ్రతం చేస్తున్న రెండో ఏఎన్‌ఎంలు

ఐదో రోజుకు చేరిన నిరాహార దీక్ష

ఖమ్మంఅర్బన్: తమ సమస్యలు పరిష్కరించాలని మిషన్ భగీరథ కార్మికులు ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం ఐదు రోజుకు చేరుకుంది. ఈ దీక్షలకు సీఐటీయూ జిల్లా నాయకుడు బత్తుల గణపతి సంఘీభావం ప్రకటించి మాట్లాడుతూ.. అధికారులు, ఎల్ఎన్‌టీ కంపెనీల యాజమాన్యం మొండి వైఖరి వ్యవహరిస్తే రానున్న రోజుల్లో ఉద్యమాలు ఉధృతం చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు తిరుమలాచారి, మిషన్ భగీరథ అధ్యక్షుడు అన్నం వెంకయ్య, కార్యదర్శి పాపగంటి రాంబాబు, పల్ల మధుసూదన్‌రెడ్డి, అనుబోతు బాలకృష్ణ, రాజేష్ రాంబాబు, రామారావు తదితరులు కార్మికుల పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న మిషన్ భగీరథ కార్మికులు

జానపద కళాకారుల సంబరాలు



ర్యాలీగా వెళ్తున్న జానపద కళాకారులు

ఖమ్మంగాంధీచౌక్: ప్రపంచ జానపద కళాకారుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం నగరంలో జానపద కళాకారులు సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో నగరంలోని ఎస్ఆర్‌బీ క్యాంపులో జానపద కళాకారులు ర్యాలీని నిర్వహించారు. అనంతరం మంచికంటి భవన్‌లో నిర్వహించిన సమావేశంలో జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడి.. కళాకారులకు ఆరోగ్య కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమాల్లో సంఘం జిల్లా అధ్యక్షుడు పోలూరి రాము, రవి, బాబు, లింగన్న, సతీష్, నాగేంద్రాచారి, శ్రీనివాస్, నాగేశ్వరరావు, పుల్లారావు, నరసింహారావు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలో కుల వృత్తులకు ప్రోత్సాహం

తిరుమలాయపాలెం: రాష్ట్రంలోని కుల వృత్తులను ఆదుకునేందుకు కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందని మండల ఎంపీపీ మంగీలాల్ అన్నారు. శుక్రవారం తిరుమలాయపాలెంలో 18 మంది లబ్ధిదారులకు మంజూరైన రెండో విడత గొర్రెల పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వివిధ కుల వృత్తుల వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు గొల్ల కురుమలకు 75 శాతం సబ్సిడీతో గొర్రెలను అందజేస్తుందని, లబ్ధిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ అనూష, సర్పంచ్ కొండ బాల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు గోళ్ల రేణుక లింగయ్య, గుగ్గిళ్ల అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.



గొర్రెల పంపిణీలో ఎంపీపీ మంగీలాల్

గోవా ఎమ్మెల్యేను కలిసిన శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ బృందం

ఖమ్మంమామిళ్లగూడెం: జిల్లా పర్యటనకు వచ్చిన గోవా ఎమ్మెల్యే ప్రేమేంద్ర విష్ణు శేట్‌ను శుక్రవారం శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ బృందం మర్యాద పూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశాక కుమ్మర కులంలో పుట్టి చట్ట సభల్లో ఉన్నత పదవులు అధిరోహించడం పట్ల ట్రస్ట్ సభ్యులు శేట్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రాంతీయ భేదం లేకుండా తమ కులస్తుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, ట్రస్ట్ సభ్యులందరూ గోవా పర్యటనకు రావాలని ఆహ్వానించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సంఘం బాధ్యులు కానంగుల రాధాకృష్ణ, నాంపల్లి పాపారావు, మొగిలిచర్ల సైదులు, ఖమ్మంపాటి రమేష్, చాతరాజుపల్లి చంద్రశేఖర్, దరిపల్లి భాస్కర్, వెంకట రమణ, కిరణ్, రాజు తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యేను సత్కరిస్తున్న ట్రస్ట్ బృందం